www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 19, అక్టోబర్ 2025 | పేజీలు 4



## బీసీ బంద్
# విజయవంతం



- బంద్‌లో పాల్గొని మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టిన ఎమ్మెల్యే మేఘారెడ్డి
- డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- స్వచ్ఛందంగా దుకాణాలు మూసి బందుకు సహకరించిన షాపుల యజమానులు
- బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలు





**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 18:** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు శనివారం వనపర్తి జిల్లాలో బీసీ బంద్ విజయవంతమైంది. ఆర్టీసీ బస్సులు బస్సు డిపోకే పరిమితం కాగా దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా మూసుకొని బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బంద్ విజయవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ఐక్య వేదికలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపి రోడ్లమీదకి వచ్చి బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. ఆర్టీసీ డిపో ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తెల్లవారుజాము నుంచే బస్సులు బయటకు రాకుండా గేటు మూసి భీష్మించుకు కూర్చున్నారు.

**బిజెపి ద్వంద్వవైఖరి సరికాదు: ఎమ్మెల్యే మేఘారెడ్డి**

కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్రంలో ఓలాగా కేంద్రంలో మరోలాగా వ్యవహరిస్తూ రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తుందని ఎమ్మెల్యే మిగతా 2లో..

## భూమి వివాదం, అప్పుల భారంతో..
## అన్నదాత ఆత్మహత్య



2

## ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

- పోలీస్-ప్రజల సానుకూల సంబంధాలను పెంపొందించాలి
- కేసముద్రం, ఇనుగుర్తు పోలీస్ స్టేషన్లలో సమీక్ష
- సిబ్బంది పనితీరు, ప్రజల సమస్యల పరిష్కారం పట్ల నిర్దేశాలు
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–అక్టోబర్ 18:**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, పోలీస్–ప్రజల మధ్యసానుకూల సంబంధాలను పెంపొందించు కోవాలని ఎస్పి సుధీర్ రాంనాథ్ కెకాన్ పేర్కొన్నారు. శనివారం కేసముద్రం సర్కిల్, పోలీస్ స్టేషన్‌లు, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌లను సందర్శించి సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ, భౌతిక మిగతా 2లో..







# బీసీ బంద్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

మేఘారెడ్డి అన్నారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి అడ్డుకోవడం డబల్ ఇంజన్ సర్కార్ ద్వంద్వ వైఖరి అర్థమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టి పట్టణ పురవీధుల గుండా జై బీసీ.. జై జై బీసీ అంటూ నినాదాలు చేసుకుంటూ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి రాజీవ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. 56 శాతం జనాభా ఉన్న బీసీ బిల్లుకు 42 శాతం రిజర్వేషన్ తో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపాయని నరేంద్ర మోడీ బిసి రిజర్వేషన్లపై స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని హెచ్చరించారు.



# ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

వసతులు, ప్రజలతో సంబంధాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు.. సిబ్బందికి నిజాయితీ, క్రమశిక్షణతో పని చేయడం, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ముఖ్యమని ఎస్పీ సూచించారు. అలాగే, ప్రజలతో సానుకూల సంబంధాలను పెంచుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి, చట్టసువ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, కేసముద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలి

## -ఏఎస్ఐ హిదాయత్ ఆలీ

పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-అక్టోబర్ 18:

ప్రజల మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఏఎస్ఐ హిదాయత్ ఆలీ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కాల జాత కార్యక్రమం నిర్వహించారు. కాలజాత బృందం ప్రజల మూఢనమ్మకాలు సామాజిక రుక్మతలపై అవగాహన కల్పిస్తూ పాటలు ప్రసంగాలతో చైతన్యాన్ని నింపారు. అలాగే బాల్య వివాహాలు హెల్మెట్ వినియోగం సెల్ఫోను దుర్వినియోగం సైబర్ నేరాలు షీ టీం పనితీరు తదితర అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడారు.. ఆధునిక యుగంలో ఉన్నప్పటికీ చాలామంది మూఢవిశ్వాసాలను లోనవుతున్నారని గుర్తు చేశారు. మాయలు మంత్రాలు దయ్యాలు వంటి అజ్ఞాన నమ్మకాలతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ సుధాకర్, సతీష్, తిరుపతి, పృథ్విరాజ్ స్థానికులు పాల్గొన్నారు.



## భూమి వివాదం, అప్పుల భారంతో

# అన్నదాత ఆత్మహత్య

పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-అక్టోబర్ 18:

భూమి వివాదం తట్టుకోలేక పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండల పరిధిలోని పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామానికి చెందిన పూన నారాయణ (65) తనకున్న వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలం క్రితం తన భూమిలో కొంత భాగాన్ని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి విక్రయించగా రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోవడంతో భూమి వివాదం కొనసాగుతుంది. భూ సమస్యలతో పాటు కుటుంబ అవసరాలకు తెచ్చిన అప్పులు పెరగడంతో మానసికంగా ఆవేదనకు గురయ్యాడు. వ్యవసాయం కోసం తెచ్చిన పురుగుల మందును శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో తాగాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు తొర్రూర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచనల మేరకు వరంగల్ లోని ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య శశిరేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో

# ప్రజలకు తెలుసు

- అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 18:



దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇలా విమర్శలు చేసి, అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచుకోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా విమర్శలు చేస్తున్న హరీష్ రావు తదితరుల తీరుపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని ఎన్నో పనులను ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో తాము చేసి చూపామని అన్నారు.

## బిసి బంద్ సందర్భంగా

# ఉద్రిక్తత

- నల్లగొండలో కార్ల షోరూమ్‌పై దాడి

నల్లగొండ, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 18:

బీసీ 42శాతం రిజర్వేషన్లకోసం బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్ ప్రశాంతంగా సాగింది. శనివారం అన్ని జిల్లాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ క్రమంలో నల్గొండ జిల్లాలో బీసీ జేఏసీ బంద్ ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని చర్లపల్లి పవన్ మోటార్స్ కార్ల షోరూంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. బంద్ చేయకుండా షోరూం ఓపెన్ చేసారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు షోరూం అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నల్గొండ డీఎస్పీ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్? సిటీలో కూడా వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్? లో పాల్గొన్నారు. జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర బీసీ సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం కోసం బీసీల సంఘాల బంద్ పిలుపు మేరకు జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ సంఘాల నేతలు బంద్ లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్?పాటించారు. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యారు. ఎంజీబీఎస్, కంటోన్మెంట్, ఫికెట్ లలో బస్సులు డిపోలలోనే ఉండిపోయాయి. మరోవైపు దిల్ సుఖ్ నగర్ డిపోలో ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందగా బీసీ బంద్? పాటించారు. దీంతో పండక్కి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంద్ ప్రభావం తో ఉప్పల్ మెట్రో రైలు ప్రయాణాన్ని ఎంచుకున్నారుప్రయాణికులు.

# బంద్‌లో పాల్గొనని బిఆర్ఎస్, బిజెపి ముఖ్య నేతలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 18:

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ అంతటా బంద్ కొనసాగింది. అయితే తాము వ్యతిరేకం కాదని చెబుతూ వస్తున్న పార్టీల చీఫ్‌లు మాత్రం ఆందోళనల్లో పత్తా లేకుండా పోయారు. ఆర్ కృష్ణయ్య స్వయంగా అన్ని పార్టీల చీఫ్‌లను కలిసి బంద్‌కు మద్దతు కోరారు. అందరూ పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బంద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొనలేదు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్‌రావు, బీజేఎల్పీ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి ధర్నాల వైపు రాలేదు. దీంతో వీళ్లు ఎందుకు రాలేదనే చర్చ మొదలైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళనలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్యాంకు బండ్ పై బైఠాయించారు. హరీశ్‌రావు, కేటీఆర్ వెలమ సామాజికవర్గం, అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్‌రావు బ్రాహ్మణ సామాజికవర్గం.. బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఓసీ కావడంతోనే ఈ ఆందోళనల్లో పాల్గొనలేదా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది.

# బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

## -బంద్ ను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు

## -బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం తమకేమి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ విమర్శించారు.

శనివారం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో రాచాల మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలు శాంతియుతంగా స్వచ్ఛందంగా బంద్ పాటించారని, బంద్ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఒక్కబస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదని, ఈ బంద్ న్యాయమైనది కాబట్టి ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు.

ఏళ్ల తరబడి చూస్తున్న ఆకాంక్ష నెరవేర్చుకునే సమయం ఆసన్నమైందని, మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి రిజర్వేషన్లు పెంచి బిల్లులను గవర్నర్ దగ్గరికి పంపితే కేంద్రం అడ్డుకుంటుందని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి ఉంటే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు.

ఈ బంద్ వల్ల కేంద్రానికి కనువిప్పు కలుగుతుందని, పార్టీలకు అతీతంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

రిజర్వేషన్ సాధించే వరకు ప్రతి బీసీ బిడ్డ పోరాటం సాగించాలని కోరారు.

ఇకనైనా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, బత్తుల జితేందర్, వడ్డె రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, నరేందర్ సాగర్, ధర్మేంద్ర సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ కు అఖిలపక్ష ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు

## -అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

బీసీ జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బీసీ బంద్ విజయవంతమైందని తెలిపారు. సిపిఎం, సిపిఐ, టిడిపి, డి.ఎస్.పి, బీఎస్పీ, టీజేఎస్ తదితర పార్టీలతో కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఉదయం నాలుగు గంటలకు డిపో ముందు చేరి గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మోటార్ సైకిల్ భారీ ర్యాలీ నిర్వహించి బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, న్యాయవాదులు కిరణ్ కుమార్, నిరంజన్ పాష (బాబా) నాయకులు రాజా రామ్ ప్రకాష్, గంధం నాగరాజు, రమేష్, ఆంజనేయులు, షాకీర్ హుస్సేన్, రామకృష్ణ, దయానంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# మార్పే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ సేవలు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 18**

జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సామాజిక సేవే పరమావధిగా పనిచేయాలని మహబూబాబాద్ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిందు మాధురి అన్నారు.

మహబూబాబాద్ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శనివారంతో ముగిసింది.

స్థానిక గిరిజన కళాశాల విద్యార్థుల వసతి గృహంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి తో కలిసి ప్రిన్సిపాల్ బిందు మాధురి మాట్లాడారు.

సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు సోమ రజిని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, మౌనిక, మంజుల, త్రిష, నవ్య, శ్రావణి, దివ్య సంగీత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి




**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 18**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ అడ్డుకుంటుందని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు ఆరోపించారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణంలోని దుకాణ సముదాయాలు బంద్ చేయించి డిపో ఎదుట నిరసన తెలిపారు.

అనంతరం బస్టాండ్ సెంటర్లో బైక్ ర్యాలీ చేపట్టి ఆందోళన చేపట్టారు.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి సోమేశ్వరరావు మాట్లాడారు.

బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ప్రతిపాదన వచ్చినా పార్లమెంట్‌లో చట్టం చేయకుండా మోదీ ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు. బీజేపీ నిజంగా బీసీల పక్షాన ఉంటే రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు పై బిజెపి నాయకులు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నారని, బీసీ బిల్లుకు మద్దతు ఇస్తూనే ప్రధాని మోడీని కలిసి పార్లమెంటులో చట్టం చేసేలా ఒత్తిడి తేవడానికి నిరాకరిస్తున్నారు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదన్నారు. బీసీలను మోసగించే కుట్రలను ఆ సమాజం గమనిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,గుండాల నరసయ్య,చెవిటి సధాకర్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, జక్కుల రామ్ రెడ్డి, నల్లమాస సమ్మయ్య, సురేందర్ రాజు,బచ్చలి లక్ష్మణ్,మోకాటి వెంకన్న,దీకొండ మధు, మొగుళ్ల లింగన్న గౌడ్, నల్లపు రాజు, కక్కెర్ల సహదేవ్, వెన్నం సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి, కాసర్ల రంగయ్య, అలువాల సోమయ్య,వెంకన్న యాదవ్, రాజేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, అభిరాం నాయక్,వల్లపు మల్లయ్య,ఎనగందుల శ్రీనివాస్, జలీల్, లాక్య నాయక్, మహేష్ యాదవ్, దేవేందర్ రాజు, జలీల్,వెలుగు మహేశ్వరి, అనిత, రాణి,మేఘ్య నాయక్, రంగయ్య, మహేష్, బుచ్చి రాములు, మహబూబ్ పాషా,అజ్మీరా రమేష్,జాటోత్ సంతోష్, బానోత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యునిగా దూలం శ్రీనివాస్

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 18**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దూలం శ్రీనివాస్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ లో జిల్లాలో అత్యంత కీలకనేతగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ దూలం శ్రీనివాస్ అనేక దశాబ్దాలుగా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహించారు. అనేక విజయాలను వారి నాయకత్వంలో జర్నలిస్ట్ లు సాదించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను జర్నలిస్ట్ ఉద్యమాలలో తనదైన పాత్ర పోషించడం ద్వారా రాష్ట్రస్థాయిలో జర్నలిస్ట్ సంఘనేతలకు అత్యంత సన్నిహితులుగా దూలం శ్రీనివాస్ కు మంచిపేరు, ప్రఖ్యాతులు ఉన్నాయి.

తొర్రూరు డివిజన్ కేంద్రం నుండి జర్నలిస్ట్ గా, జర్నలిస్ట్ సంఘ నాయకునికి బాధ్యతలు నిర్వహిస్తున్న దూలం శ్రీనివాస్ పనితీరుకు, యూనియన్ కార్యకలాపాల నిర్వాహణ పట్ల ఆయన చూపే అంకిత భావానికి గుర్తింపుగా గతంలోనూ శ్రీనివాస్ యూనియన్ లో అనేక పదవులను నిర్వహించారు.

# భూకంపం సృష్టిస్తేనే బీసీలకు రిజర్వేషన్లు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 18**

భూకంపం సృష్టిస్తేనే బీసీలకు రిజర్వేషన్లు దక్కుతాయని బీసీ సంఘాల జేఏసీ నాయకులు ముద్దసాని వెంకటేశ్వర్లు, సముద్రాల సోమయ్యలు స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా దక్కాలని బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో బంద్ చేపట్టారు. వ్యాపార, వాణిజ్య, సంస్థలు, పాఠశాలలు మూసివేశారు. బస్సులు బయటకి రాకుండా ఆందోళన చేపట్టారు. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బందు పాటించాయి.

ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, సోమయ్యలు మాట్లాడుతూ....

దశాబ్దాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయానికి ముగింపు పలుకాల్సిన సమయం ఆసన్నమైందని, వ్యవస్థలన్నీ బీసీలకు వ్యతిరేకంగా మారిన నేపథ్యంలో భూకంపం సృష్టించి వాటిని కదిలిస్తామని స్పష్టంచేశారు. 75 ఏండ్లు పోరాడి రిజర్వేషన్లు సాధించుకునే సమయంలో రెడ్డి జాగృతి కేసు వేసి అడ్డుకున్నదని, బీసీల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రపన్నిందని ధ్వజమెత్తారు.




బీసీలంతా ఐక్యంగా పోరాడితే రాజ్యాంగ సవరణ చేయక తప్పదని, 9వ షెడ్యూల్‌లో చేరిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని తేల్చిచెప్పారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం సరికాదన్నారు. కోర్టు తీర్పులను అధిగమించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

రిజర్వేషన్ల లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని లేనిపక్షంలో బీసీ సంఘాలన్నీ పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాజకీయ రిజర్వేషన్లపై బీసీ కులాలంతా ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు కొదునూరి సదాకర్, కొత్తూరు రమేష్, బి. అల్లా బాబు, ఎస్. నాగవాణి, కస్తూరి పులేందర్, కొండా వెంకన్న, అనేపురం వెంకన్న, కోట వెంకటేశ్వర్లు, కొండ్లె యాకయ్య, మిట్ట కోల లక్ష్మణ్, దుంపల సమ్మయ్య, దొనికెన కుమారస్వామి, చీకటి రమేష్ గౌడ్, అంజయ్య మహేష్ , పినాకపాణి ,భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ను కలిసిన ఎమ్మెల్సీ..

## కొడుకు పెళ్లికి రావాలని ఆహ్వానం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. 18**

ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి –గోదావరి దంపతులు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను కలిశారు. తమ కొడుకు అనీష్ రెడ్డి వివాహం ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ లో జరుగనుంది. ఈ మేరకు జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో కలిసి తన కొడుకు పెళ్లికి రావాలని సీఎంకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి వెంట ఆయన సతీమణి బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు

## బీసీల ఐక్యతే విజయానికి మార్గం

**విశ్లేషణ:నకిరేకంటి కిరణ్ కుమార్**
**తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు**
**మిర్యాలగూడ,నల్లగొండ జిల్లా**



ఈరోజు తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే డిమాండ్‌తో జరిగిన బంద్ రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన పొందింది.ప్రతి పార్టీ,ప్రతి సంఘం ఈ డిమాండ్‌కు మద్దతు ప్రకటించడం ఒక చారిత్రాత్మక పరిణామం.సమాజం మొత్తం బీసీలకు న్యాయం జరగాలనే ఆకాంక్షతో కదిలింది.ఇది ఆహ్లాదకరమైన దృశ్యం.కానీ అదే సమయంలో మనమందరం ఆలోచించాల్సిన ఒక ప్రశ్న ఉంది ఒకే డిమాండ్ ఉన్నా మనం ఎందుకు విడివిడిగా ర్యాలీలు తీస్తున్నాం?ఒకే గమ్యం ఉన్నా మనం ఎందుకు వేర్వేరు దారుల్లో నడుస్తున్నాం?ఐక్యత లేకపోతే హక్కులు సాధ్యం కావుప్రతీ పార్టీకి తనకంటూ ఒక బీసీ వర్గం, ప్రతి సంఘానికి తనకంటూ ఒక ప్రతినిధి.ఇలా వర్గాలుగా, పార్టీలుగా విడిపోయి పోరాడితే చివరికి మన బలమే తక్కువవుతుంది.సర్కార్ ఎదురుగా మన గళం పెద్దదిగా వినిపించాలంటే,ఒకే వేదికపై,ఒకే మాటతో,ఒకే సంకల్పంతో నిలబడాలి.42 శాతం రిజర్వేషన్ డిమాండ్ సత్యం. కానీ దానికన్నా ముందుగా మనం మనలో ఐక్యత సాధించుకోవాలి.

బీసీ వర్గాల మధ్య మతం,వర్గం,పార్టీ అనే గోడలను కూలగొట్టి,ఒకే జెండా కింద సమైక్యంగా నిలబడటం.ఇదే జరిగితే మన రిజర్వేషన్ డిమాండ్ కేవలం వినిపించబడదు,అమలు చేయాల్సిందే అన్న ఒత్తిడి ఏర్పడుతుంది.మేము వేర్వేరు వర్గాలవారైనా,వేర్వేరు పార్టీలవారైనా హక్కుల విషయంలో మేము ఒకటే బీసీ సమాజం ఒక్కటే.అలాంటి దృఢనిశ్చయంతో ముందుకు సాగితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలగడమే కాదు,మన తర్వాతి తరాలు గర్వంగా "మేము బీసీలు" అని చెప్పుకునే స్థితి వస్తుంది.ఈరోజు బంద్ సందర్భంగా రోడ్లపై నినాదాలు వినిపించాయి ఇప్పుడు అవే నినాదాలు మన మనసుల్లో చైతన్యంగా మారాలి. బీసీల హక్కుల కోసం రాజకీయాలు కాదు,ఐక్యత %–% చైతన్యం %–% సమాజ బలం కావాలి.ఐక్యతే హక్కుల సాధనకు మొదటి అడుగు.ఇకనైనా మనం ఒకరినొకరు చూసుకుంటూ కాదు,ఒక దిశగా సమాన హక్కుల దిశగా నడవాలి.:–

నకిరేకంటి కిరణ్ కుమార సెల్:9848955476

# విజవంతంగా తెలంగాణ బీసీ బంద్

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్

**ఫోకస్ న్యూస్ అక్టోబర్ 18 మాడుగులపల్లి**

తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని బిసి సంఘాల చేపట్టిన తెలంగాణ బందుకు మద్దతు గా మాడ్గులపల్లి మండల కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాడుగులపల్లి మండలంలో బంధు విజయవంతం అయింది. సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దాం అని అఖిలపక్ష నాయకుల మద్దతుతో బీసీ బంద్, పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధననే లక్ష్యంగా తెలంగాణ బంద్ బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి అని అన్నారు.బీసీలను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం రాజకీయ,విద్య, ఉపాధి



రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పిటిసి నాగరాజు పుల్లంల సైదులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మునుగోటి యాదయ్య, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు జరిపోతుల రాములు గౌడ్, బీసీ య–ువజన సంఘం జిల్లా కార్యదర్శి ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, బీసీ సంఘము జిల్లా నాయకులు ఎరుకల వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పుల్లంల ఏడుకొండలు, బీసీ సంఘము మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి నాగమణి ,భూపతి విగ్నేష్ ,జీవన్ ,శ్యాం, పవన్, శ్రవణ్ ,తదితరులు పాల్గొన్నారు

# కారు ద్విచక్రవాహనం డి ఒకరికి తీవ్ర గాయాలు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 18**



కారు ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామం ఎ ర ది, ల ో ని చోటుచేసుకుంది. శనివారం స్థానికులు తెలిపిన వివరాల ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ముసుకు సోమయ్య (60) వ్యవసాయ పనులు నిమిత్తం తన టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్రంపై పత్తి బస్తాలను పెట్టుకొని ఇంటికి వస్తున్నాడు. ఉప్పరగూడెం మీదుగా పెద్దవంగర మండలం కేంద్రం వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో ముసుకు సోమయ్య తల శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే తొర్రూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# బీసీ బంద్ నిరసన విజయవంతం

**నేటి ఫోకస్ న్యూస్ ( నాగోల్, హైదరాబాద్) అక్టోబర్ 18:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా నాగోల్ చౌరస్తాలో బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, సిపిఐ నాయకత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

పెండింగ్ లో ఉన్న బీసీ బిల్లు వెంటనే అమలు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నినాదాలు చేశారు.




ఈ కార్యక్రమంలో బొడ్డు పల్లి కృష్ణ సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎండి బషీర్ సిపిఐ సెక్రెటరీ జైపూర్ కాలనీ, ఉడుతల మల్లేష్ గౌడ్ సిపిఐ సెక్రెటరీ మోహన్ నగర్, ఎస్ రాములు సిపిఐ సెక్రెటరీ జైపూర్ కాలనీ శాఖ – 2, ఏ శ్రీధర్ రెడ్డి కౌన్సిల్ మెంబర్ జైపూర్ కాలనీ, సిహెచ్ లలిత కౌన్సిల్ మెంబర్ జైపూర్ కాలనీ మరియు ఇతర సభ్యులు ఎస్ సైదారావు, సిహెచ్ ఈశ్వర్ గౌడ్, డి నిరంజన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.